మనం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 18 । ఏప్రిల్ । 2026 పేజీలు: 7








# వనదుర్గ పెద్దమ్మ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**- ఆహ్వానం అందుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.**

కామారెడ్డి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): శ్రీ వనదుర్గ పెద్దమ్మ - పెద్దిరాజుల ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వానం అందజేశారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని ఆయన నివాసంలో లింగాయపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు కలిసి, వచ్చే నెల 8న ఉత్తర షాఢ నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నంలో నిర్వహించనున్న వనదుర్గ పెద్దమ్మ - పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పర్శబోయిన సాయిలు, కిరణ్, నందు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

**- నిజామాబాద్ కలెక్టర్ కలెక్టర్ ఇలా త్రిపాఠి**

2



వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా పర్యవేక్షణ జరపాలని చూడాలన్నారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డొంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్, ఆర్మూర్ మండలాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

# ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ సీఐ



**- రెండు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సీఐ**

2

# మేడ మీద మేడ అనుమతులు ఏడ..?

మనం ఎఫెక్ట్

**- మనం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందన.**

**- స్పందించిన మున్సిపల్ కమిషనర్**

**- అనుమతి లేని అంతస్థులు కూల్చేస్తాం.**

**- అక్రమా నిర్మాణదారులకు నోటీసు ఇచ్చాం.**




2

ఆర్మూర్ మున్సిపల్ నుండి జీ ప్లస్ ఫోర్ అనుమతులు తీసుకొని ఐదంతస్థుల మేడ, ఒక పెంటహోస్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న అధికార పార్టీ కౌన్సిలర్ భవనం పై త్వరలోనే స్పందిస్తామని, అనుమతులు ఉన్నవి వదిలిపెట్టి అనుమతులు తీసుకోకుండా పై అంతస్థులను నిర్మాణం చేస్తున్న వాటికీ నోటీసులు ఇచ్చి కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# మేడ మీద మేడ అనుమతులు ఏడ..?

మనం ఎఫెక్ట్





**మనం దినపత్రిక లో వచ్చిన కథనానికి స్పందన.**

**- స్పందించిన మున్సిపల్ కమిషనర్**

**- అనుమతి లేని అంతస్థులు కూల్చేస్తాం.**

**- అక్రమా నిర్మాణదారులకు నోటీసు ఇచ్చాం.**




ఆర్మూర్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): ఆర్మూర్ మున్సిపల్ నుండి జీ ప్లస్ ఫోర్ అనుమతులు తీసుకొని ఐదంతస్థుల మేడ, ఒక పెంటహోస్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న అధికార పార్టీ కౌన్సిలర్ భవనం పై త్వరలోనే స్పందిస్తామని, అనుమతులు ఉన్నవి వదిలిపెట్టి అనుమతులు తీసుకోకుండా పై అంతస్థులను నిర్మాణం చేస్తున్న వాటికీ నోటీసులు ఇచ్చి కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఎవరైనా అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని, అనవసరంగా మున్సిపల్ అనుమతి తీసుకోకుండా నిర్మాణం చేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకొని వాటిని తొలిగిస్తామని, అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, మున్సిపల్ కు వచ్చే ఆదాయనికి అందరు సహకరించగలరని తెలిపారు.

**20వ వార్డులో 2వ వార్డ్ కౌన్సిలర్ మేడ.**

ఆర్మూర్ మున్సిపాలిటీ 20వ వార్డ్ లో కుక్కల గుట్ట ప్రాంతంలో అధికార పార్టీ 2వ వార్డ్ కౌన్సిలర్ నిర్మించిన భవనానికి నాలుగు ఫ్లోర్ వరకే అనుమతి ఉందని మున్సిపల్ అధికారులు తెలిపారు. కాని ఆ కౌన్సిలర్ ఐదు ఫ్లోర్లు ఒక పెంటహోస్ కట్టేసాడు. అధికారం అడ్డు పెట్టుకొని అనుమతి లేని భవనం నిర్మాణం చేసారు. సామాన్యులకు ఒక లెక్క కౌన్సిలర్ కు ఒక లెక్కనా? ఇదెక్కడి న్యాయం అని పలువురు అనుకుంటున్నారు.

సెట్ బ్యాక్, ఫైర్ సేఫ్టీ, ఇరిగేషన్, ఎన్ఓసి, ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్క అనుమతి తీసుకున్నట్లు లేదు ఇవి ఉన్న గాని పై అంతస్తూ కు పర్మిషన్ లేదు గనుక మున్సిపల్ అధికారులు కూల్చి వేయడానికి సిద్ధం అవుతున్నారని తెలిసింది. ఆ భవనం పై అంతస్తూ కూల్చాలంటే పెద్ద పెద్ద క్రెన్ లు అవసరం గనుక అలాంటి పెద్ద మెషిన్ లను తేవడానికి పై అధికారులకు ఆ విషయం తెలుపడం జరిగిందని అన్నారు.

---

## తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

**- నిజామాబాద్ కలెక్టర్ కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

ఆర్మూర్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా పర్యవేక్షణ జరపాలని చూడాలన్నారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డొంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్, ఆర్మూర్ మండలాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలంలోని ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతు పనులు తదితర వాటి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గతేడాది వేసవిలో ఏయే ప్రాంతాల్లో దాహార్తి సమస్యలు ఉత్పన్నం అయ్యాయని ఆరా తీశారు. ఈసారి ఎల్నినో ప్రభావం వల్ల సరిపడా వర్షాలు కురిసే అవకాశాలు లేవని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నందున, తాగునీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలని, చివరి ప్రాంతాలు, ఎత్తయిన ప్రదేశాల్లోని నివాసాలకు సైతం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సకాలంలో పనులు చేపట్టి



యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మంచినీటి కోసం ప్రజలు నిరసనకు దిగితే, సంబంధిత ఎంపీడీవోలను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని, ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డుల్లో ప్రజల అవసరాలకు సరిపడా పూర్తిస్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. చేతి పంపులు, బోరు బావులకు తక్షణమే ఫ్లషింగ్ చేయించాలని చెప్పారు. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఆటంకం కలిగేలా పైప్లైన్లను ధ్వంసం చేయడం, వాల్వ్ లకు నష్టం చేకూర్చే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని కలెక్టర్ చెప్పారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీవోలు, ఏఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీవో సాయన్న, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేందర్, డీపీవో శ్రీనివాస్ రావు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్, మిషన్ భగీరథ ఈఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీవోలు, ఏఈలు, ఎంపీవోలు పాల్గొన్నారు.



---

## ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ సీఐ

**రెండు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ సీఐ.**



బిచ్కుంద, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): బిచ్కుంద మండలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఒక బాధితుడి నుంచి రూ. 2 లక్షల లంచం తీసుకుంటుండగా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణను అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అధికారుల కథనం ప్రకారం., ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి కల్లు దుకాణాన్ని మార్చుకునేందుకు అనుమతి ఇవ్వడానికి, అలాగే ఎటువంటి కేసులు నమోదు చేయకుండా ఉండేందుకు సీఐ సత్యనారాయణ బాధితుడి వద్ద నుంచి లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో నిఘా పెట్టారు. శుక్రవారం సీఐ తన నివాసంలో బాధితుడి నుంచి రూ. 2 లక్షల నగదు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలోని బృందం దాడి చేసి ఆయన్ని అదుపులోకి తీసుకుంది. సీఐ చేతులను కెమికల్ పరీక్షకు గురి చేయగా పాజిటివ్ అని తేలింది. అనంతరం ఆయన ఇంట్లో జరిపిన సోదాల్లో లెక్కలోకి రాని అదనంగా మరో రూ. 45,670 నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐ సత్యనారాయణపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయన్ని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం హైదరాబాద్లోని ఏసీబీ ప్రత్యేక కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా అధికారులు ప్రజలను కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన కలెక్టర్

**- ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండాలి.**
**- ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాగునీరు వంటి మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చూడాలి.**
**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశం.**



కామారెడ్డి, ఏప్రిల్ 17 ( మనం జిల్లా ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా రామిరెడ్డి మండలంలోని పోషనిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు విధానాన్ని సమీక్షించిన ఆయన, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండేలా ఖచ్చితంగా కొలవాలని ఆదేశించారు.

అనంతరం సన్న ధాన్యం నాణ్యతను మిషన్ ద్వారా పరీక్షించి, తేమ శాతాన్ని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కేంద్రంలో తాగునీరు, నిల్వ సదుపాయాలు వంటి మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రైతులు సులభంగా ధాన్యం విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎం శ్రీకాంత్, డీసీఓ రామ్మోహన్, ఎంఆర్ఓ సుమలత, పంచాయతీ సెక్రెటరీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**- బీజేపీ నేత తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఆగ్రహం.**
**- మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ డిమాండ్.**



కామారెడ్డి, ఏప్రిల్ 17( మనం న్యూస్ ): మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ బీజేపీ నేత తేజస్వి సూర్య వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ప్రజలను అవమానించే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాను మహిళా రిజర్వేషన్ ద్వారా మున్సిపల్ వైస్ చైర్పర్సన్గా, అనంతరం చైర్పర్సన్గా ఎన్నికైన విషయాన్ని గుర్తుచేశారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించారు. లైవ్ టీవీలో మాట్లాడుతూ బిల్లుకు సంబంధించిన ముఖ్యాంశాలను వివరించారు. లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం బిల్లుకు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియం'గా పిలవబడే ఈ చట్టం ప్రారంభంలో 15 సంవత్సరాలు అమల్లో ఉంటుందని చెప్పారు. అలాగే భవిష్యత్లో లోక్సభ సీట్ల పెంపు ద్వారా మహిళలకు మరింత ప్రాతినిధ్యం లభించే అవకాశముందని పేర్కొన్నారు. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా అంతర్గత రిజర్వేషన్లు ఉంటాయని వివరించారు. డిలిమిటేషన్ అంశాన్ని బిల్లుతో కలిపి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ డిలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకమని స్పష్టం చేశారు.

# వరిధాన్యం సేకరణ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

నిజామాబాద్, ఏప్రిల్ 17 ( మనం జిల్లా ప్రతినిధి ): జిల్లాలో వరిధాన్యం సేకరణ, పసుపు, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను శుక్రవారం ప్రారంభించారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న, పసుపు విక్రయాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు కంట్రోల్ రూం 08462-220183 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని సూచించారు. ప్రతిరోజు ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు కంట్రోల్ రూం పనిచేస్తుందన్నారు. సంబంధిత శాఖల అధికారులు కంట్రోల్ రూంలో అందుబాటులో ఉంటారని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా.. వరి ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ కోసం రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు 1967కు లేదా 18004250033కు కూడా రైతులు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్వో శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లయ్స్ డీఎం ప్రవీణ్, ఏఎస్వో అర్విందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎండ కంటే హమాలీల కొరతే తీవ్రం

**- రైతన్నల పంటలు రోడ్లపైనే నిలిచిపోయిన దుస్థితి.**
**- దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించట్లే లాగా పరిస్థితి...**





రెంజల్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): రెంజల్ మండలంలో రైతన్నలు తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారు. హమాలీల కొరత కారణంగా పండించిన వరి పంటలు కొనుగోలు కేంద్రాలకు చేరకుండా రోడ్లపైనే నిలిచిపోతున్నాయి. మండుతున్న ఎండలను కూడా లెక్కచేయకుండా రైతులు వరిని కోసి ఎండబెడుతున్నా, హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పంట కదలిక నెమ్మదిగా కొనసాగుతుంది.

ఎండ తీవ్రత ఒకవైపు, హమాలీల కొరత మరోవైపు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పంట సిద్ధంగా ఉన్నా, దానిని తరలించేందుకు కార్మికులు లేక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. దీంతో రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వరి కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి.

### రైతుల ఆవేదన

ఎంత కష్టపడి పంట పండించాం. ఇప్పుడు హమాలీల కొరత తో పండించిన పంట ఎండలోనే ఉంచాల్సిన పరిస్థితి అని రైతున్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ); మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ భార్గవ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత తొలి గంటను గోల్డెన్ అవర్ గా పిలుస్తారని, ఈ సమయంలో తక్షణ వైద్య సహాయం అందితే బాధితుల ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల సమయంలో ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

భీంగల్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ); భీంగల్ పట్టణంలో టీజీఈ జేఏసి తెలంగాణ ఉద్యోగ, గేజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ ఐక్య కార్యాచరణ సమితి నిజామాబాద్ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం భీంగల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లు,అంగన్వాడి, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి 51% ఫిట్మెంట్ తో పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, అన్ని రకాల పెండింగ్ బిళ్ళను తక్షణమే విడుదల చేయాలని, ఈ హెచ్ ఎస్ ఆరోగ్య కార్డులను మే1 నుండి అమలులోకి తీసుకురావాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భీంగల్ తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లపై స్పందించి పరిష్కారం చూపాలని వారు కోరారు. లేదంటే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి సృజన్ కుమార్ (టీ ఎన్ జె ఓ ఎస్) భీంగల్ యూనిట్, ఎంపీడీవో సంతోష్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ గంగాధర్, అలాగే (పిఆర్టియు) భీంగల్ మండలం ప్రెసిడెంట్ శేఖర్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఫోరం నిజామాబాద్ జిల్లా సెక్రెటరీ బీ.తిరుపతి మరియు రిటైర్ ఉద్యోగుల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పత్రిజీ జన్మస్థల్ ధ్యాన కేంద్రంలో అమావాస్య ద్యానం

బోధన్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ) : బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోగల శ్రీ సావిత్రి దేవి పిరమిడ్ ధ్యాన కేంద్రం పత్రిజీ జన్మస్థల్ లో శుక్రవారం ధ్యానులు, పిరమిడ్ మాస్టర్లు ధ్యానం చేశారు. ఈ కార్యక్రమానికి జ్ఞాన ధాతగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ రమాదేవి విచ్చేసి ద్యానం మరియు ఆత్మ జ్ఞాన సందేశం ఇచ్చారు. పిరమిడ్ లో ద్యానం చేయడం వల్ల మనసుకు ఆవ షాదం, శరీరానికి శక్తి, ఆత్మకు ఆనందం కలిగిస్తుందన్నారు. పిరమిడ్ లో ద్యానం చేసినప్పుడు శరీరంలో విద్యుత్ అయస్కాంత జీవ రసాయన చర్యలు జరిగి దేహంలోని ప్రతి కణం శుభ్రపరచబడి మెదడులోని కణాలు ఉద్దనం చెంది మనోశక్తి ప్రజలమవుతుందని అన్నారు. అఖండమైన మానసిక వికాసం కలిగి శారీరక ఆరోగ్యాన్నిపొందవచ్చని, ద్యానం ద్వారా నాడి మండలం శుద్ధి జరిగి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్రిజీ జన్మస్థల్ ట్రస్టు కోశాధికారి డాక్టర్ నీలిమ, సభ్యులు లత, లక్ష్మణ్, పిరమిడ్ మాస్టర్లు స్వాతి, దీప, పుష్ప, లక్ష్మీ, వివిధ గ్రామాల నుండి వచ్చిన ద్యానులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫీజు కొరకు కొత్తపల్లి రవికిరణ్ 5 వేల రూపాయలు సహాయం

రుద్రూర్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): నిజామాబాద్ జిల్లా స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ మెగా టోర్నమెంట్ నిర్వహణకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సీపి సాయి చైతన్య చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో రుద్రూర్ గ్రామం నుండి ఫుడ్




సైన్స్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. టోర్నమెంట్ లో ఎంట్రీ ఫీజు కొరకు రుద్రూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్ 5000 రూపాయల సహాయాన్ని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటిలు షేక్ ఇంతియాజ్, ప్రకాష్, క్రికెట్ క్యాప్టెన్ జమీల్, పోలీసు సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

మెండోరా, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): టీజీఈజేఏసీ పిలుపు మేరకు మెండోరా మండలంలోని ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, విశ్రాంత సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సీసీల సంక్షేమం కోసం కృషి చేస్తా

మోర్తాడ్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీసీల సమస్యల సాధన కోసం ప్రయత్నం చేస్తానని ఐకెపి సీసీల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు తడకాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి సీసీల సమావేశంలో ఆయనను జిల్లా అధ్యక్షుడిగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., గ్రామాలలోని మహిళా సంఘాల అభ్యున్నతి కోసం సీసీలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, అయినప్పటికిని అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారి సమస్యల పరిష్కారం కోసం తాను రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల సీసీలు పాల్గొన్నారు.



## ఎండాకాలంలో నీటి వృథాపై కఠిన చర్యలు

**- కూనేపల్లిలో సర్పంచ్, ఉపసర్పంచ్ ఇంటింటి అవగాహన.**
**- నీరు కాపాడితేనే భవిష్యత్ భద్రం అంటూ ప్రజలకు సందేశం.**

రెంజల్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని కూనేపల్లి గ్రామంలో ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి వచ్చే నల్లా నీటిని వృథా కాకుండా కాపాడుకోవాలని గ్రామ ప్రజలకు సర్పంచ్, ఉపసర్పంచ్ నేరుగా అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్లు కలిసి గ్రామం అంతా పర్యటిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి నీటి వినియోగంపై సూచనలు చేశారు.



అవసరం లేని సమయంలో నల్లాలను ఆఫ్లో ఉంచాలని, నీటి వృథాను పూర్తిగా నివారించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ఎండాకాలంలో ప్రతి చుక్క నీరు అమూల్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే గ్రామంలో నీటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్ శేఖర్, అహ్మద్, బోర్రన్న, మిషన్ భగీరథ సిబ్బంది మైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. నీరు కాపాడితేనే భవిష్యత్ బాగుంటుందని తెలిపారు.

# శాసనసభ, మండలిని సందర్శించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు



భిక్నూర్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర శాసనసభ మరియు శాసనమండలి ప్రాంగణాలను తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు శుక్రవారం సందర్శించారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ఆహ్వానం మేరకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తన చాంబర్లో జిల్లా అధ్యక్షులకు సాదర స్వాగతం పలికారు. అనంతరం నేతలందరికీ శాసనసభ, శాసనమండలి చాంబర్లను, మీటింగ్ హాళ్లను దగ్గరుండి చూపించారు. సభలు జరిగే విధానం, ప్రజా సమస్యల పరిష్కారంలో శాసనవ్యవస్థ పాత్రను ఆయన వివరించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రుల బాధ్యతలు, శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్ మరియు డిప్యూటీ చైర్మన్ల కార్యాలయాల పనితీరు, చట్టాల రూపకల్పనలో ఉభయ సభల ప్రాముఖ్యతపై ఆయన అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో ముదిరాజ్ మహాసభకు చెందిన పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. వారిలో  కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది గజ్జల బిక్షపతి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యమ ధర్మ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుమళ్ళ హనుమంతు,

వీరితో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల కార్యదర్శులు, ప్రధాన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభా ప్రాంగణ విశేషాలను అడిగి తెలుసుకున్నారు.



**హర్షం వ్యక్తం చేసిన నేతలు.**

ప్రజాస్వామ్య దేవాలయాలైన శాసనసభ, మండలి పనితీరును ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించినందుకు డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్కు జిల్లా అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని, సభా మర్యాదలు మరియు పాలనా విధానంపై స్పష్టమైన అవగాహన కలిగిందని వారు పేర్కొన్నారు.



# రాజకీయ వివాదాన్ని సంఘాలకు ముడిపెట్టొద్దు

కామారెడ్డి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): ఇరువురి మధ్య ఉన్న రాజకీయ వివాదాన్ని సంఘాలకు ఆపాదించడం సరికాదని పాల్వంచ మండలం ఫరీద్పేట గ్రామానికి చెందిన దళితులు పేర్కొన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్బీ గెస్ట్ హౌస్లో మీడియాతో మాట్లాడుతూ., పాల్వంచ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ అంబేద్కర్ సంఘాల నాయకుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని కేసులు నమోదు చేయడం సరైంది కాదన్నారు. రమేష్ గౌడ్ కులమత భేదాలు లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి అని తెలిపారు. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం సబబు కాదని విమర్శించారు. గ్రామ సమస్యలను గ్రామస్థుల సమక్షంలో చర్చించి పరిష్కరించుకోవాలని, కేసులతో సమస్యలు పరిష్కారం కావని అన్నారు. రమేష్ గౌడ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించడం తప్పుబట్టారు. ముట్టడి జరిగితే గ్రామస్థులంతా ఆయన ఇంటివద్దే ఉండి సమస్యను చర్చిస్తామని తెలిపారు. తక్షణమే కేసును ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ, ఏఎస్పీ చైతన్య రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లన్న పోరాటంతో కులగణన లెక్కలు పబ్లిక్ డొమైన్లోకి

**- మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం.**
**- కామారెడ్డిలో టీఆర్పీ శ్రేణుల సంబరాలు.**

కామారెడ్డి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన రిపోర్టును పబ్లిక్ డొమైన్లో ఉంచడంలో టీఆర్పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిరంతర పోరాటం కీలక పాత్ర పోషించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. శాసన మండలి సహా పలు వేదికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ మల్లన్న చేసిన కృషి ఫలితంగా లెక్కలు బయటకు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ తాహెర్ ఆధ్వర్యంలో టీఆర్పీ నాయకులు మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

**మల్లన్న కృషి ఫలితంగానే వెలుగులోకి...**

అనంతరం విలేకారుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ పట్టుదలతో పాటు మల్లన్న అకుంఠిత కృషి ఫలితంగానే కులాల లెక్కలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. లెక్కలు ఇవ్వకపోవడంతో మల్లన్న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో 94 శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా ఐక్యంగా బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కల్లెం రాజు, రైతు విభాగ జిల్లా అధ్యక్షుడు సింగడపు సిద్దయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూంపల్లి అనిల్, నాయకులు బిజిగం శ్రీనివాస్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.







# నందిగల్లి హనుమాన్ పారాయణ కార్యక్రమం

భీంగల్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): భీంగల్ నందిగల్లి హనుమాన్ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ శనివారం హనుమాన్ చాలీసా పారాయణం 103వ వారం దిగ్విజయంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ బృహత్ కార్యక్రమంలో భగవద్బంధువులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరనీ కమిటీ సభ్యులు తెలియజేశారు. శనివారం సమయం ఉదయం  7:30 నిమిషాల నుండి 8 వరకు ఉంటుందని, ప్రతి ఒక్కరు తప్పకుండా సమయపాలన పాటించి కార్యక్రమం విజయవంతం చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ఎంపీడీవోకు వినతి



మెండోరా, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి లక్ష్మణ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు కీలక డిమాండ్లను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలని, రిటైరైన ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. హెల్త్ కార్డుల అమలును వేగవంతం చేయడంతో పాటు సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే 2004 సెప్టెంబర్ 1కు ముందు నియమితులైన ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపజేయాలని, పెండింగ్ బిల్లులు, ఓఎస్ఎల్లను విడుదల చేయాలని పేర్కొన్నారు. 61 సంవత్సరాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టి, వారి సమస్యల పరిష్కారానికి శాశ్వత కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## ఉపాధ్యాయ మరియు పెన్షనర్స్ సమస్యలపై వినతి పత్రం అందజేత

నిజాంసాగర్,ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): టీజీఈ జేఏసీ నిజాంసాగర్ మండల శాఖ ఆధ్వర్యంలో మొట్టమొదటి నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీసు ముందర మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లైన పి ఆర్సి రిపోర్టును తెప్పించుకొని జూన్ రెండవ తేదీ లోపల అమలు పరచాలని, 2004 నుండి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ చెల్లించాలని,

ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లందరికీ ఆరోగ్య కార్డులు మే మొదటి వారంలో నుండి అమలు చేయాలని, రాష్ట్రంలోని అన్ని రకాల ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అమలులో ఉన్న కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును అమలు చేయాలని, అలాగే సెప్టెంబర్ ఒకటి 2004 కంటే ముందు నోటిఫికేషన్లు ఇచ్చి వాటి ద్వారా నియమితులైనటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ కూడా పాత పెన్షన్ ను కోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో

టీజీఈ జేఏసీ ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు పెన్షనర్లు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

రుద్రూర్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): టీఈజేఏసీ పిలుపు మేరకు రుద్రూర్ మండలంలో మధ్యాహ్న భోజన సమయంలో పీఆర్సీ సహా అన్ని డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వివిధ శాఖల ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ తారబాయి కి డిమాండ్లతో కూడినవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ఉపాధ్యాయుల పీఆర్సీ, ఆరు డిమాండ్లు సీపీఎస్ రద్దు, ఆరోగ్య భీమా సౌకర్యం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జూన్ 2లోపు పిఆర్సీ ప్రకటించాలి

**-రెంజల్లో ఉద్యోగుల గర్జన..**

**- సిపిఎస్ రద్దు ఓపీఎస్ అమలు రెంజల్ నుంచి ప్రభుత్వానికి అల్టిమేటం.**

**- మండల తహసీల్దార్ శ్రవణ్ కుమార్‌కు వినతి పత్రం అందచేత**




రెంజల్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): రాష్ట్ర స్థాయి పిలుపుమేరకు టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో రెంజల్ మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్న వారు తమ సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రధానంగా పలు కీలక డిమాండ్లను ప్రస్తావించారు. జూన్ 2 నాటికి తప్పనిసరిగా పిఆర్సీ ప్రకటించాలని, ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య కార్డులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఇంకా, రాష్ట్రంలో అమలులో ఉన్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఒపీఎస్ ను పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారికి భద్రత కల్పించాలని ఉద్యోగులు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు టి. సోమలింగం గౌడ్, జిల్లా మేష అధ్యక్షుడు అన్వర్, టీఎన్జీవోస్ జాయింట్ సెక్రటరీ గంగరాజు, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ముజామిల్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ కిషోర్, అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణతో పాటు సాయిబాబా, సునీల్ కుమార్, నాందేవ్, జి. శంకర్, జాదవ్, శ్రీరామ్, అపర్ణ, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం సహా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సభ

బిచ్కుంద, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), బిచ్కుందలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ అధ్యక్షత వహించగా, మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యా ప్రస్థానంలో పొందిన అనుభవాలను, గురువులతో గడిపిన మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. అశోక్ మాట్లాడుతూ., విద్యార్థులు డిగ్రీ అనంతరం ఉన్నత విద్యను అభ్యసిస్తూ, తమ తల్లిదండ్రులకు మరియు కళాశాలకు కీర్తి తేవాలని ఆకాంక్షించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న సీమ షెట్కర్ మాట్లాడుతూ., కళాశాల అధ్యాపకులు అందిస్తున్న నాణ్యమైన విద్యను అభినందించి, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకుడు విజయభాస్కర్ రెడ్డి విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటిని విద్య ద్వారా సాధించుకోవాలని కోరారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, స్థానిక నాయకులు సాహిల్ షెట్కర్, శెట్లూరు సర్పంచ్ కాళోజి విఠల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.''

## పిఆర్సి అమలు చేయాలని డిమాండ్

**- నల్ల బ్యాడ్జీలతో పంచాయతీ కార్యదర్శుల నిరసన.**

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): పిఆర్సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డిఏ మరియు ఇతర బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు నిరసన చేపట్టారు. టీజీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పిఆర్సి అమలు ఆలస్యమవుతుండటంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్ డిఏ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్, ఎంపీఓ ప్రభాకర్ చారి, పంచాయతీ కార్యదర్శులు సంతోష్ కుమార్, కిష్టయ్య, వనజ, అనిత, పవిత్ర, రజిత, రాజు, రవీందర్, నరేష్, భాస్కర్, వెంకట్ రాములు, తిరుపతి, సరేందర్, సుభాష్ రెడ్డి, రమేష్, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# భిక్కనూరులో 'హిమోఫీలియా'పై విస్తృత అవగాహన

**వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి: డాక్టర్ యేమిమ**

భిక్కనూరు, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): మండల వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యేమిమ పర్యవేక్షణలో హిమోఫీలియా వ్యాధి లక్షణాలు, ఎండదెబ్బ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.




**హిమోఫీలియాపై అవగాహన..**

ప్రపంచ హిమోఫీలియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సులో డాక్టర్ యేమిమ మాట్లాడుతూ, హిమోఫీలియా అనేది రక్తం గడ్డకట్టని ఒక తీవ్రమైన జన్యుపరమైన వ్యాధి అని వివరించారు.

ఇందులో ప్రధానంగా ఫ్యాక్టర్ 8 లోపం (హిమోఫీలియా-ఏ), ఫ్యాక్టర్ 9 లోపం (హిమోఫీలియా-బి లేదా క్రిస్మస్ వ్యాధి) అనే రకాలు ఉంటాయని పేర్కొన్నారు.

ఇది ప్రధానంగా ఎక్స్ క్రోమోజోమ్ ద్వారా వంశపారంపర్యంగా వస్తుందని, అందుకే మగవారిలో ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మహిళలు వాహకాలుగా ఉంటారని తెలిపారు.

సరైన వైద్య పర్యవేక్షణ మరియు చికిత్స తీసుకుంటే హిమోఫీలియా బాధితులు కూడా సాధారణ జీవితాన్ని గడపవచ్చని భరోసా ఇచ్చారు.

**ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్ పంపిణీ**

నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా, పెరుగుతున్న ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా కూలీలకు ఉచితంగా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎండలో పనిచేసే వారు తగినంత నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.



**ఉచితంగా మలేరియా, డెంగ్యూ పరీక్షలు**

ఎన్.సి.వి.బి.డి.సి ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో జ్వర పీడితులను గుర్తించి వారికి తక్షణమే ఆర్.డి.టి పరీక్షలు నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చికిత్స అందిస్తామని సిబ్బంది తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ గౌడ్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది సతీష్, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన నాగోల్ల రమేష్‌క ఘన సన్మానం.

**- విద్యలో విజయగాథ రాసిన రమేష్కు యువత నుంచి ఘన గౌరవం.**






రెంజల్, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): తెలంగాణ యూనివర్సిటీ నుండి పిహెచ్డీ (డాక్టరేట్) పట్టా సాధించిన నాగోల్ల రమేష్కు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. విద్యా రంగంలో విశేష ప్రతిభ కనబరిచి డాక్టరేట్ సాధించడం పట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ యాదవ్ మాట్లాడుతూ., రమేష్ సాధించిన ఈ విజయంతో యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని రమేష్ నిరూపించారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్, రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గైని కిరణ్, బేగరి గౌతం, శివ తదితరులు పాల్గొని రమేష్కు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# చౌట్ పల్లిలో ఆరోగ్య సమీక్ష

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ): కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలోని రైతు వేదిక నందు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవీందర్ పాల్గొని సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల నమోదు మరియు ప్రభుత్వ ప్రసవాలను పెంచుట మరియు వడదెబ్బ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మొదలగు వాటిపై సమీక్ష నిర్వహించారు. సిబ్బంది అందరూ గృహ సందర్శన సమయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలకు వడదెబ్బ వాటిపై అవగాహన కలిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, పర్యవేక్షకులు స్వరూప, ఆన్ సెంటర్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.



# డిమాండ్‌లను పరిష్కారించాలి

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు లంచ్ సమయంలో వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి డిమాండ్ లను వెంటనే అమలు చేయాలని కోరుతూ కమ్మర్ పల్లి తహసీల్దార్ కి మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు అన్ని రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐకేపీ, సోషల్ వెల్ఫేర్ మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): కమ్మర్ పల్లి మండలం హసాకొత్తూర్ గ్రామంలో రహదారి భద్రత, మత్తుమందు, ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామ పంచాయతీ, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ గంగరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ., రవాణా చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. నో హెల్మెట్, నో రైడ్ అని, గ్రామంలో ఐస్క్రీమ్ బండ్లు రావద్దని వాటిని అమ్మరాదని, వారు ఎవరైనా వస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ఫ్లెక్సీలు చేయించి పెట్టడం, ప్లాస్టిక్ ను బ్యాన్ చేయడం జరిగిందని, ఎవరు వాడకూడదని, మటన్ దుకాణం వద్ద టిఫిన్ సెంటరులలో ప్లాస్టిక్ బ్యాగ్స్ వడవద్దని, ఒకవేళ వాడితే జరిమానా విధిస్తామని తెలిపారు. గ్రామాలలో యువతీ యువకులు మత్తు మందులు, గంజాయికి అలవాటై చెడిపోతున్నారని, ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి వారిని సరైన దారిలో నడిచే విధంగా వారికి తెలుపవలని సూచించారు. ఎవరు కూడా ప్లాస్టిక్ వాడకుండా తగు చర్యలు తీసుకొని స్టీలు మాత్రమే వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్, ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి , ప్రధాన ఉపాధ్యాయులు అరుణా శ్రీ, పెద్ది సృజన్, కుందేటి శ్రీనివాస్, కనక నరసయ్య, రాదరపు గంగాధర్,కల్లెడ



రాణి ,పసుల గంగుబాయి, చెరుకు జమున, వేణుగోపాల్, సంతోష్, మమత, ప్రముఖ న్యాయవాది ఎలేటి గంగాధర్, ఐకెపీ సీసీ అలేఖ్య, అంగన్వాడి లు,ఆశాలు, మహిళా సంఘం సి ఏ లు గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామంలోని దుకాణం దారులు , మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.